Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



## టీ మీడియా ప్రత్యేక సంచిక



# టార్గెట్ డిసెంబర్

## మంత్రి పొంగులేటి కనుసన్నల్లోనే అభివృద్ధి

- మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- సుందరీకరణ, జంక్షన్లు, పార్కుల అభివృద్ధి
- అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు
- ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి

"టార్గెట్ డిసెంబర్"గా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పని చేస్తున్నామని ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన టీ మీడియా (తెలుగు డిజిటల్)కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. టీ మీడియా, ఖమ్మం రూరల్:





మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన నిధులు మంజూరు చేయించడం ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధిని తన కనుసన్నల్లో నడిపిస్తు న్నారని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కావడంతో మౌలిక సదుపా యాలు, జంక్షన్లు, డివైడర్ల సుందరీకరణ, పార్కులు, శ్మశానవాటికల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. అలాగే స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేది మంత్రి సంకల్పమని తెలి పారు. అక్రమ, అనుమతి లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఇంటర్వ్యూ ఇలా...

**ప్ర: నగరానికి అత్యంత సమీపంలో ఉన్న మున్సిపాలిటీ ఇంత వెనుకబడి ఉండటానికి కారణం ఏమిటి?**

జ: నగరానికి దగ్గరగా ఉండటం ఎంత వాస్తవమో, గ్రామీణ వాతావరణం కలిగిన కొత్త మున్సిపాలిటీ కావడం కూడా అంతే వాస్తవం. వెనుకబడిపోయిందని చెప్పలేం. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో అభివృద్ధి పథంలో కొనసాగుతోంది. ప్రస్తుతం అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

**ప్ర: పూర్తి స్థాయి మున్సిపాలిటీ ఎప్పటికి అవుతుంది?**

జ: తెలంగాణ మున్సిపల్ చట్టం ఇక్కడ అమల్లో ఉంది. ఇది ఇప్పటికే పూర్తి స్థాయి మున్సిపాలిటీ. పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇంట్లో సామాన్లు చిందరవందరగా ఉన్నా కొత్త ఇల్లు నిర్మాణంలో ఉన్నట్టే ప్రస్తుతం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

**ప్ర: మున్సిపాలిటీకి సొంత భవనం కూడా లేదు కదా?**

జ: ప్రభుత్వం అన్ని శాఖల కార్యాలయాలను ఒకేచోట నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ సముదాయంలో మున్సిపల్ కార్యాలయానికి కూడా స్థలం కేటాయించారు. ఇది కూడా మంత్రి విజన్‌లో భాగమే.





**ప్ర: ప్రస్తుతం ఎలాంటి పనులు జరుగుతున్నాయి?**

జ: అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సెంటర్ డివైడర్ల నిర్మాణం, సుందరీకరణ, ప్రస్తుతం ఉన్న నాలుగు పార్కుల అభివృద్ధి, కొత్తగా మరో ఆరు పార్కుల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, కార్యాలయం ఉన్న ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గ్రంథాలయాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం వంటి అనేక పనులు కొనసాగుతున్నాయి.

**ప్ర: నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?**

జ: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు. మరికొన్ని డీపీఆర్‌లు (ఞూ=లు) సిద్ధం చేస్తున్నాం. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. రాష్ట్రానికి రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేది మంత్రి సంకల్పం.

**ప్ర: ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి గారికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మధ్య సమన్వయం ఎలా ఉంది?**

జ: ఆయన నన్ను కేవలం మున్సిపల్ కమిషనర్‌గా మాత్రమే చూడరు. 24/7 ఎప్పుడైనా నేను కోరితే, ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నా సమయం కేటాయిస్తారు. జరిగిన, జరగాల్సిన పనులపై సమీక్ష నిర్వహించి సూచనలు ఇస్తారు. ఎంతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తారు. మా మధ్య ఎలాంటి బంధుత్వం లేదు. ఆ అనుమానం అవసరం లేదు. ఇష్టంగా పని చేసేలా మమ్మల్ని ప్రోత్సహిస్తారు. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందితో కూడా సమన్వయంగా వ్యవహరిస్తారు.

**ప్ర: సిబ్బంది సరిపడా ఉన్నారా?**

జ: కొత్త మున్సిపాలిటీ కావడంతో కొంత సిబ్బంది కొరత ఉంది. అయినప్పటికీ అందరం సమష్టిగా కష్టపడి పనులు నిర్వహిస్తున్నాం.

**ప్ర: పనిలో ఒత్తిడి ఎలా ఉంటుంది?**

జ: చేసే పనిలో సంతృప్తి ఉంటే ఒత్తిడికి అవకాశం ఉండదు. నాకు 26 ఏళ్ల సర్వీస్ అనుభవం ఉంది. ఖమ్మం జిల్లాలో పుట్టి పెరిగాను. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూడా వివిధ హోదాల్లో పనిచేశాను. ఆ అనుభవాన్ని ఇప్పుడు ఈ బాధ్యతల్లో వినియోగిస్తున్నాను.

**ప్ర: మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మీ సందేశం ఏమిటి?**

జ: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుని, అందరం కలిసి సమష్టిగా కృషి చేసి "టార్గెట్ డిసెంబర్" లక్ష్యంతో ముందుకు సాగుదాం. రాష్ట్రానికి ఆదర్శ మున్సిపాలిటీగా ఏదులాపురాన్ని నిలబెట్టుకుందాం.



